# ఈ వారం కథ

మీరెన్నయినా చెప్పండి. అతనో మేధావి అన్న సంగతి మాత్రం అందరూ ఒప్పుకొని తీరవలసిందే. పైకి పిచ్చోడిలా కనబడతాడే కానీ అతను ఏం చెప్పినా చాలా దూరం ఆలోచించి చెపుతాడనిపిస్తుంది. చాలాసార్లు అలా చెప్పాడు కూడా. అతను చెప్పినవి వెంటనే నమ్మబుద్ధి వేసేది కాదు. కానీ లోతుగా ఆలోచించి చూసాకా కాస్త ఆలస్యంగా అయినా నమ్మక తప్పేది కాదు.

అతని పేరు వల్లభ్. మనిషి సన్నగా, పొడవుగా, రివటలా ఉంటాడు. నవ్వితే సొట్టలు పడినట్టుండే అతని బుగ్గల్ని చూడ్డం కోసమైనా అప్పుడప్పుడూ మేమతన్ని ఏవో నాలుగు కుళ్ళు జోకులువేసి నవ్వించాలని చూస్తుంటాము. కానీ ఓ పట్టాన నవ్వుతాడా? అతన్ని నవ్వించడం మాకో అగ్ని పరీక్ష. అతనిదేవూరో, ఈ ఊళ్ళో అతనెందుకుంటున్నాడో, ఎక్కడుంటున్నాడో మాకెవ్వరికీ తెలీదు. తెలిసిందల్లా ఒక్కటే సాయంత్రం ఎనిమిదయ్యేసరికి అతనీ బార్ లోనే మాకు దర్శనమిస్తుంటాడు.

అతనూ, మేమూ చాలాసార్లు ఒకే సమయంలో రావడంవల్ల కాబోలు అతను మాలో ఒకడిగా కలిసిపోయి మాకు కంపెనీ ఇవ్వడం మొదలెట్టాడు. అందువల్ల అతని బార్ బిల్లు సగానికి పైగా తగ్గిపోయి మా ఖర్చు పెరగడం మొదలయింది. అయినా ఫర్వాలేదు. మేధావితనం ఉట్టిపడినట్టుండే అతని మాటలు మాకు మంచి కంపెనీ ఇవ్వడం వల్లనో ఏమో అదేమంత ఇబ్బందిగా అనిపించలేదు మాకు.

"మీ కూలింగ్ గ్లాసెస్ రాలేదేమిటోయ్ ఇవేళ?" అని అడిగాడు. మాకన్నా ముందే వచ్చి కూర్చున్నాడతను. మేము రావడం చూసి ఆ ప్రశ్న వేసాడు.

అతనడిగేది మాలో ఒకడైన సుధీర్ గురించి అని వేరే చెప్పక్కర్లేదు. రాత్రి పదింటికి, డిమ్‌లైట్ కాంతిలో కూడా వాడు కూలింగ్ కళ్ళద్దాలనే వాడతాడు. అమ్మాయిలని ఆకర్షించడంలో ఆ నల్ల కళ్ళద్దాలదే ప్రధానపాత్ర అని భావించడం వాడి ప్రత్యేకత. వాడి గురించి గతంలో వల్లభ్‌గారిచ్చిన కామెంటు మాకిప్పటికీ గుర్తే. ఎప్పటికీ ఆశ్చర్యమే!

"చాలా చురుకైన వాడోయ్. నిజం చెప్పాలంటే వాడు మీ అందరిలా కాదు. వాడో యుగకర్త. సమాజ గమనాన్ని మలుపు తిప్పగల శక్తి ఉన్నవాడు."

మేము నలుగురం జుట్టు పీక్కున్నాం. చొక్కాలు చింపుకున్నాం. బుర్రలు బద్దలు గొట్టుకున్నాం. కానీ మాలో అందరికన్నా జులాయి వెధవ అయిన సుధీర్‌లాంటి వాడి గురించి అతనంత అమూల్యమైన అభిప్రాయం ఎందుకు వెలిబుచ్చాడో మాత్రం అర్థం చేసుకోలేకపోయాం.

ఉండబట్టలేక ఒకసారి అడిగేసాం కూడా. దానికి అతను చెప్పిన సమాధానం విని మరింత తలకిందులై పోయాము. ఏదైనా ప్రోగ్రాం చూస్తున్నప్పుడు అది వాడికి బాగా నచ్చితే బొటన వేలు, మధ్యవేలు మడిచి నోట్లో పెట్టుకుని దిక్కులు పిక్కటిల్లేలా, పక్షి కూత పెట్టినట్టు వాడు గట్టిగా విజిల్ వేస్తాడు. అందుకట వాడిని యుగకర్త అని మెచ్చుకున్నది. మేము పిచ్చోణ్ణి చూసినట్టు చూసి ఊరుకున్నాం. విజిల్ వేసినంత మాత్రానే ఎవరైనా సమాజాన్ని మార్చగలిగే యుగకర్త అయిపోతారా?

"ఏదో పని ఉండి రాలేదేమో గురువుగారూ"అన్నాను అతని ఎదురుగా కూర్చుంటూ. "ఆర్డర్ మీరిచ్చారా? మేమివ్వాలా?"

"నేనో చిక్కు ప్రశ్న వేస్తాను. దానికి సమాధానం మీలో ఏ ఒక్కరు చెప్పినా ఆర్డర్ నేనిస్తాను. లేకపోతే మీలో ఎవరైనా ఇవ్వాలి"అన్నాడు.

"సరే అడగండి" అన్నాను. ఎటు తిరిగీ బిల్లు మేమివ్వాల్సిందే అని మాకు తెలుసు.

"ఒక గవర్నమెంటు ఉద్యోగి లంచం తీసుకుంటూ ఏ.సి.బి. వాళ్ళ ఉచ్చులో చిక్కుకున్నాడు. అతని ఉద్యోగం ఊడింది. అంతవరకూ రాజాలా బ్రతికిన వాళ్ళ కుటుంబం రోడ్డున పడింది. పిల్లల చదువులు అర్థంతరంగా ఆగిపోయాయి. అతని భార్య కుమిలి కుమిలి ఏడ్చింది. ఇప్పుడు తమ దుస్థితికి ఆమె ఎవరిని నిందించాలి?"



## అసలు వాడు

### పసుపులేటి తాతారావు

మేము బాగా ఆలోచించాము. అతను అడిగాడంటే సమాధానం అంత సరళంగానూ, సూటిగానూ ఉండదని మాకు తెలుసు. అందుకే 'దురాశకి పోయిన తన భర్తనే ఆమె నిందించాల్సి వస్తుంద'న్న సమాధానం చెప్పడానికి గబుక్కున మేము నోరు జారలేదు.

"తనను తానే నిందించుకోవాల్సి వస్తుంది. ఎందుకంటే భర్త అడ్డంగా సంపాదించేటప్పుడే వారించవలసిన అవసరం ఆమెకుంది కాబట్టి" అన్నాడు సుబ్బిగాడు.

అతను చిరునవ్వు నవ్వి తల అడ్డంగా ఊపాడు. సొట్టలు పడిన అతని బుగ్గల్ని చూడ్డం మేము మిస్ కాలేదు.

"లంచం ఇచ్చిన వాడిని తప్పుపట్టాలి. ఎందుకంటే ఇచ్చేవాళ్ళుండబట్టే కదా తీసుకునేవాళ్ళుంటారు" అన్నాను అతన్ని మెప్పించగల సమాధానం అది అయ్యుండదని సందేహిస్తూనే.

దానికి కూడా అతను తల అడ్డంగా ఊపేసాడు. ఇక మావల్ల కాదని ఒప్పేసుకున్నాం. అప్పుడు చెప్పాడు గొంతు సవరించుకుని.

"ఆమె తన తల్లిదండ్రులనే తప్పుపట్టాలి. పెళ్ళిచూపులకి ముందే అబ్బాయి రెండుచేతులా సంపాదిస్తున్నాడు. అసలు సంపాదనకన్నా పై సంపాదనే ఎక్కువ అని మురిసిపోతూ మరీ సంబంధం కుదుర్చుకుంటారు. అంటే లంచం తీసుకోవడం తప్పుకాదనే భావాన్ని వాళ్ళు నమ్మడమే కాకుండా తమ కూతురి మనసులో కూడా బలంగా నాటుతారు. దాంతో అందులో ఉన్న ప్రమాదమేమిటో ఆమె కనీసం ఆలోచించనైనా ఆలోచించదు. తర్వాత అదే కొంప ముంచుతుంది."

"రెండు రాయల్ స్కాచ్ ఫుల్. బిస్లరీ సోడా, పొటాటో చిప్స్" స్టివార్డ్ రాగానే ఆర్డర్ మేమే ప్లేస్ చేసాము.

"ఏ పరీక్షలో అయినా మల్టిపుల్ ఛాయిస్ ఉంటుంది. ఇందులో మాత్రం మీరు అంత తేలిగ్గా ఎందుకు ఓడిపోవాలి? ఇంకో ప్రశ్నవేస్తాను. సమాధానం కరెక్ట్‌గా చెపితే సగం బిల్లు నేను కట్టుకుంటాను" అన్నాడు.

"సరే అడగండి" అన్నాను ఈసారైనా అతని ప్రశ్నకి సమాధానం చెప్పలేకపోతామా అన్న ధీమాతో.

"ఒక నిరుద్యోగి ఇంటర్వ్యూకి వెళ్ళాడు. వెళ్ళేముందు తండ్రిని అడిగాడు అతనికి తెలిసిన మినిస్టర్‌తో రికమెండేషన్ చేయించమని. తండ్రి నిజాయితీపరుడు. అందుకు ఒప్పుకోలేదు. అయితే నిరుద్యోగి అక్కడ అన్ని ప్రశ్నలకీ చక్కగా సమాధానం చెప్పాడు. న్యాయంగా అయితే ఉద్యోగం అతనికే రావాలి. కానీ రికమెండేషన్‌తో వచ్చిన మరో అనర్హుడికి ఇంటర్వ్యూ బాగా చేయలేకపోయినా ఉద్యోగం వచ్చింది. నిరుద్యోగి విపరీతమైన మనస్తాపానికి గురిఅయ్యాడు. అందుకు కారణమెవరు?"

"అతని తండ్రి"టక్కున చెప్పాను. అతను ప్రశ్నార్థకంగా చూసాడు.

"ఎందుకంటే, అందరూ నడిచిన దారినే వెళ్ళకపోతే ఎవరికైనా ఎదురు దెబ్బలు తప్పవు. తన కొడుక్కి జరిగిన అన్యాయానికి బాధ్యత అతనే వహించాలి" అన్నాను.

అతను తల అడ్డంగా ఊపాడు.

"అయితే ఖచ్చితంగా ఆశ్రిత పక్షపాతి అయినా ఇంటర్వ్యూ బోర్డ్ మెంబర్స్‌ది" అన్నాను.

దానికికూడా అతను తల అడ్డంగా ఊపాడు.

"సరే బిల్లు మొత్తం మేమే కడతాము. చెప్పండి" అన్నాను.

"ఇంటర్‌వ్యూ బోర్డ్‌లో మనకి తెలిసినవాడు ఉంటే ఉద్యోగం తప్పకుండా మనకే వస్తుందని మనం మనస్ఫూర్తిగా నమ్ముతాం. అలా రాకపోతే ఆ మెంబరు అసమర్థుడని మనమే ఆడిపోసుకుంటాం. రికమెండ్ చేసిన మినిస్టర్ మాట చెల్లకపోతే ఆ మినిస్టర్‌కి పరపతి లేదని అనుకుంటామే తప్ప బోర్డ్ మెంబర్స్ నిజాయితీని మనం ఎప్పటికీ ఒప్పుకోము. నలుగురూ తమ మీద ఎలాంటి ఎక్స్‌పెక్టేషన్స్‌తో ఉంటారో అలా నడుచుకోడానికే అందరూ ఇష్టపడతారు. అందుచేత వాళ్ళమీద అలాంటి ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకున్న మనందరిదీ ఆ తప్పు"అన్నాడు వల్లభ్.

అతని లాజిక్ విని మాకు తల తిరిగిపోయింది.

ఇంతలో బయట రోడ్డుమీద ఏదో కలకలం వినిపించింది. ఏమై ఉంటుందా అని తలలు వెనక్కి తిప్పి చూసాము. గుంపుగా మూగి ఉన్నారు జనం. ఏం జరిగి ఉంటుందో ఊహించలేక పోయాము. కుతూహలం మహాచెడ్డది కదా. జరిగేదేమిటో, అది మాకు అవసరం లేకపోయినా, తెలుసుకునేంత వరకూ నిద్రపోనివ్వదు. అందుకే అనుకుంటాను సుబ్బిగాడు లేచి బయటికెళ్ళి కావల్సిన సమాచారమంతా సేకరించుకుని వచ్చాడు."

ఎవడో జులాయి వెధవ. ఇప్పుడే కాలేజీ ఏనివర్సరీలో డాన్స్ ప్రోగ్రాం ఇచ్చి వస్తున్న అమ్మాయిని ఏడిపించబోయాడట. ఆ అమ్మాయి ఏడుపు విని నలుగురూ చేరి వాణ్ణి పట్టుకుని కుళ్ళబొడిచారు."

"బాగా బుద్ధి చెప్పారు" అన్నాను.

వల్లభ్ బుగ్గల్లో మళ్ళీ సొట్టలుపడ్డాయి. "వాణ్ణి కుళ్ళబొడిచి ఏం లాభం? అసలు వాణ్ణి వదిలేసి?" అన్నాడు.

"అసలు వాడా? వాడెవడు మాస్టారు?" అని అడిగాడు.

సిప్ చేసిన గ్లాసు టేబుల్ మీద ఉంచుతూ సుబ్బిగాడి వైపు చూస్తు అడిగాడు వల్లభ్. "ఆ అమ్మాయి స్లీవ్‌లెస్ వేసుకుందా?" అని.

సుబ్బిగాడి కళ్ళల్లో విస్మయం. "ఇక్కడ నుంచి అంగుళమైనా కదలకుండా ఎలా చెప్పారు సార్ మీరు?" అన్నాడు వాడు ఆశ్చర్యం నిండిన కంఠంతో. వల్లభ్‌గారితో కలిసి కూర్చున్నప్పుడల్లా అలాంటి ఆశ్చర్యాలు మాకు మామూలే.

"ఆ అమ్మాయి గౌను తొడలు సగానికి పైగా కనబడేలా వేసుకుందా?"

"ఔను సార్. నిజమే. కానీ మీరెలా..."

"మరి ఆ అబ్బాయిని కుళ్ళబొడవడం ఎంతవరకూ న్యాయం?"

మేము అయోమయంగా చూసాం. "అంటే గురువుగారూ. ఆ అబ్బాయి అల్లరిచేయడం తప్పుకాదంటారా?" అని అడిగాను.

"తప్పుకాదు. ఉసిరికాయని చూసినప్పుడు నోరు ఊరడం ఎంత సహజమో అర్ధనగ్నంగా ఉన్న అమ్మాయిని చూసినప్పుడు అల్లరి చేయాలనిపించడం అబ్బాయిలకంత సహజం. బేసిక్ ఇన్‌స్టింక్ట్"అన్నాడు. అతని ఆలోచనలూ, మాటలూ ఎప్పుడూ డిఫరెంట్‌గానే ఉంటాయి. అవి మాకోపట్టాన అర్థమై చావవు.

"అయితే తప్పంతా అతన్ని రెచ్చగొట్టిన ఆ అమ్మాయిదే అంటారు."

తల అడ్డంగా ఊపాడు వల్లభ్ కాదన్నట్టు.

"మరి? ఆ అమ్మాయి అలాంటి బట్టలేసుకుని గౌను పైకెగిరేలా డాన్స్ చేస్తున్నా పట్టించుకోని ఆమె తల్లిదండ్రులది" అన్నాను ఈసారి ఖచ్చితంగా అతను అవునంటాడనే నమ్మకంతో.

అయితే వల్లభ్ దానికి కూడా తల అడ్డంగా ఊపేసాడు.

"మరయితే ఈ వ్యవహారంలో కుళ్ళబొడవాల్సిందెవరినో మీరే సెలవివ్వండి" అన్నాను. అప్పటికే సహనం చచ్చింది నాకు.

"మీ సుధీర్‌గాణ్ణి. వాడే అసలు వాడు."

ఒకేసారి నలుగురు వ్యక్తులకి పొలమారడం అనేది సాధారణంగా జరగదు. ఇప్పుడు జరిగిందది. చేతుల్లోని వైన్ గ్లాసులు కింద పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం మా నలుగురికీ కలిగి ఉంటుందని ఖచ్చితంగా చెప్పగలను.

"ఏంటి మాస్టారు? మీరనేది? మధ్యలో మా సుధీర్‌గాడేం చేసాడు?" అన్నాను.

"సుధీర్ అంటే ఖచ్చితంగా మీ సుధీర్ అని కాదు నా ఉద్దేశ్యం. అలాంటి వాళ్ళు అని అర్థం."

"మాకర్థం కాలేదు" నిర్మొహమాటంగా వొప్పుకున్నాం.

"చెప్తాను. ఈరోజు మీ బిల్లు రోజూ కన్నా కాస్త ఎక్కువవుతుంది. ఫర్లేదా?" అన్నాడు. మేము ఫర్వాలేదన్నట్టు తలూపాము. అతని మాటల్లోని మర్మమేమిటో తెలుసుకోవాలన్నదే మా తాపత్రయం.

"ఓ నెల రోజుల క్రిందట నేనో సాంస్కృతిక కార్యక్రమానికి వెళ్ళాను. సాధారణంగా అలాంటి వాటికి నేను వెళ్ళను. కానీ నా క్లోజ్ ఫ్రెండ్ ఒకడు ఆరోజు మోనో ఏక్షన్ చేస్తుంటే వెళ్ళక తప్పలేదు. ముందుగా ఒక అమ్మాయి వచ్చింది. కూచిపూడి నాట్యంలో చక్కని పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఆమె ప్రదర్శించిన హావభావాలు, నాట్య భంగిమలు చూసి మనసు ఆనంద పారవశ్యం చెందింది. అద్భుతమైన కళని ఆమె ప్రదర్శించిన తీరుకి నేను ముగ్ధుడినయ్యాను. చేతి వేళ్ళనుంచి పాదాల వరకూ ఆమె శరీరంలోని ప్రతీ అవయవాన్నీ ఎంతో నేర్పుతో లయబద్ధంగా, కళాత్మకంగా కదిలిస్తూ ఆమె నాట్యం చేస్తోంటే ఏదో చెప్పలేని అవ్యక్తానుభూతికి గురయ్యాను. లలితకళల్లో ఇంత ఆనందముందా అనిపించింది. అంత బాగుందా నాట్యం..."

అతను చెప్పేదానికీ, ఇప్పుడు కదిలిన టాపిక్‌కీ లింక్ ఎలా కలుపుతాడా అని కుతూహలంగా గమనిస్తూ వింటున్నాం.

"తర్వాత మిమిక్రీ, మేజిక్ ప్రదర్శనలు. ఆ తర్వాత మా ఫ్రెండ్ మోనో ఏక్షన్ జరిగాయి. ఇంక వచ్చిన పని పూర్తైయింది కాబట్టి వెళ్ళిపోదామని లేవబోతుంటే అప్పుడు వినిపించింది- మరో అమ్మాయి చేయబోయే డాన్స్ గురించిన ఎనౌన్స్‌మెంట్. కూర్చుండిపోయాను."

మేము శ్రద్ధగా వింటున్నాము. వల్లభ్ చెప్పుకుపోతున్నాడు.

"ఆ డాన్స్ చూస్తుంటే వంటిమీద తేళ్ళు, జెర్రులు పాకినట్టయింది నాకు. ఆ అమ్మాయి వయసు పట్టుమని పదహారేళ్ళుండదు. స్లీవ్‌లెస్‌లోంచి సన్నని జబ్బలు లైట్స్ వెలుగులో నిగనిగా మెరుస్తున్నాయి. పొట్టి గౌను కింద ఆమె తెల్లని బలిష్టమైన తొడలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జాకెట్‌కీ, గౌనుకీ మధ్య వంపుసొంపుల నడుము, పొట్ట దిగువున కనిపించే నాభి స్పెషల్ అట్రాక్షన్‌లా కనిపిస్తున్నాయి. నిలువెల్లా షేక్ అయిపోవడమే డాన్స్ అని ఆ అమ్మాయి భావించినట్టుగా ఉంది. కాళ్ళు వెడల్పుగా చాపి నడుము ముందుకీ వెనక్కీ ఊపడమే నృత్యం అన్నట్టుగా ఊగిపోతుంటే అంతవరకూ నిశ్శబ్దంగా చూస్తున్న కుర్రకారంతా తెగ రెచ్చిపోయారు. ఒకటే అరుపులు, పెడబొబ్బలు, ఈలలు, కేకలతో హాలంతా దద్దరిల్లిపోయింది. కుర్రకారు రెచ్చిపోతున్న కొద్దీ ఆ అమ్మాయి తన వికృత చేష్టల్ని మరింత ఎక్కువ చేస్తోంది. అలవోకగా తన గౌనుని చేతివేళ్ళతో కొద్దిగా పైకి జరిపి చూసే వాళ్ళ మతులు పోగొట్టాలని ఆరాటపడుతోంది. ఆమె దిగజారుడుతనం చూస్తుంటే నా గుండె దహించుకుపోయింది. చిత్రమేమిటంటే ఆ ప్రోగ్రాం చూస్తున్న వాళ్ళలో ఆ అమ్మాయి తల్లిదండ్రులూ ఉన్నారు."

చూచాయగా అర్థమవుతోంది అతను ఏం చెప్పబోతున్నాడో. అయినా అతను చెప్పబోయేది పూర్తిగా వినడంకోసం నిశ్శబ్దంగా ఉండిపోయాము.

"మన పూర్వీకుల పుణ్యమాని ఎంతో మహత్తరమైన నాట్య శాస్త్రాలు వారసత్వంగా మనకు సంక్రమించాయి. అదృష్టవశాత్తూ అవి అంతరించిపోకుండా ఇప్పటికీ బ్రతికే ఉన్నాయి. తమ పిల్లలకి అవి నేర్పకుండా ఈ దిక్కుమాలిన డేన్స్‌ల్ని నేర్పించే ఆ టేస్ట్‌లెస్ తల్లిదండ్రులనేమనాలి? నాకు వొళ్ళు కంపరమెత్తిందెక్కడంటే... అంతకుముందు ఓ అమ్మాయి నిండైన దుస్తులతో అద్భుతంగా కూచిపూడి నాట్యం చేస్తున్నంతసేపూ ఈ కుర్రకారులో ఎలాంటి స్పందనా లేకపోయింది. నిజం చెప్పాలంటే వాళ్ళు కనబడేలా డ్రెస్ చేసుకోడానికి పెద్దగా కళ అవసరంలేదు. కాళ్ళు వెడల్పుగా చాపి అసభ్యకరమైన భంగిమలు ఇవ్వడానికి సంవత్సరాల తరబడి అంకిత భావంతో కృషి చేయవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. అయినా దానికే ఎక్కువ గుర్తింపు రావడం ఆశ్చర్యంగా లేదూ? అది చూసేవాళ్ళ చీప్ టేస్ట్‌ని తెలియజేయడం లేదూ?

ఇందులో నేను అసభ్యంగా డాన్స్ చేసిన అమ్మాయిని తప్పు పట్టడంలేదు. ప్రతీ మనిషి గుర్తింపుకోసం ఆరాట పడతాడు. అందుకోసం కొంతమంది కళలని ఆశ్రయిస్తారు. ఆ కళ వెర్రితలలు వేయడానికి కారణం? దానికి చప్పట్లు కొట్టే మనంకాదా? మెచ్చుకుంటూ హుషారుగా విజిల్స్ వేసే మనం కాదా?

మనం దేన్ని మెచ్చుకుంటున్నామనే దాన్నిబట్టే మన టేస్ట్ ఉంటుంది. మన టేస్ట్‌బట్టే సమాజం నడక ఆధారపడి ఉంటుంది. అంతా మనలోనే ఉంది.

అందుకే ఇందాక మీరు రోడ్డుబయట చూసిన సంఘటనలో అమ్మాయిని ఏడిపించిన అబ్బాయిని నేను తప్పుపట్టడంలేదు. అలాగని ఆ అమ్మాయినీ తప్పుపట్టడం లేదు. తాను ఎలా ఉంటే అందరూ ఉర్రూతలూగుతారో అలాగే ఉండాలని ఆ అమ్మాయి ప్రయత్నిస్తోంది.

తప్పల్లా ఆ అమ్మాయి అలా ఉన్నందుకు అసహ్యించుకోకపోగా చొంగలు కార్చుకుంటూ చూస్తున్న వాళ్ళందరిదీను. అమ్మాయి వేషధారణ గురించి కొంచెమైనా స్పృహలేకుండా అలా కనిపించడంలో తప్పులేదనిపించేలా టీవీల్లో సైతం డాన్స్ చేయనిస్తున్న తల్లిదండ్రులందరిదీను. ఎంత అసభ్యంగా భంగిమలిస్తే అన్ని ఎక్కువ మార్కులేసి అభినందిస్తున్న టీవీ ప్రోగ్రాం జడ్జిలందరిదీను. డాన్స్ ఎంత ఛండాలంగా ఉంటే అంత గట్టిగా విజిల్ వేసి ఎంకరేజ్ చేస్తున్న మీ సుధీర్‌లాంటి వాళ్ళందరిదీను" ఆవేశంగా చెప్పాడు వల్లభ్.

అప్పటికి కానీ అర్థంకాలేదు మాకు అతను మా సుధీర్‌గాణ్ణి సమాజాన్ని మార్చగలిగే యుగకర్త అని ఎందుకన్నాడో, మార్చగలిగే యుగకర్త అన్నాడే కానీ, బాగుచేసే యుగకర్త అనలేదన్న సంగతి మొదట్లో మేము గ్రహించలేకపోయాము. ముందే చెప్పానుగా, అతని మాటలు మొదట్లో తప్పుగా అనిపించినా తర్వాత్తర్వాత నిజమనిపిస్తూ ఉంటాయని!

"నిజమే గురువుగారూ. సమాజాన్ని మలుపు తిప్పగలిగే శక్తి ధైర్యంగా విజిల్ వేసి తమ ప్రోత్సాహాన్ని తెలియజేసే వాళ్ళల్లోనే ఉంటుంది. అయితే ఆ విజిల్ వేసే వాడి టేస్ట్‌నిబట్టే సమాజం తిరిగే మలుపు ఎటువైపన్నది ఆధారపడి ఉంటుంది. ఎప్పటిలాగే మీ మాటలతో మేము మళ్ళీ ఏకీభవిస్తున్నాము" అన్నాను.

ఆ మేధావి సొట్టబుగ్గలు మళ్ళీ దర్శనమిచ్చాయి.

❖ ❖ ❖

"ఔను సార్. నిజమే. కానీ మీరెలా..."

"మరి ఆ అబ్బాయిని కుళ్ళబొడవడం ఎంతవరకూ న్యాయం?"

మేము అయోమయంగా చూసాం. "అంటే గురువుగారూ. ఆ అబ్బాయి అల్లరిచేయడం తప్పుకాదంటారా?" అని అడిగాను.

"తప్పుకాదు. ఉసిరికాయని చూసినప్పుడు నోరు ఊరడం ఎంత సహజమో అర్ధనగ్నంగా ఉన్న అమ్మాయిని చూసినప్పుడు అల్లరి చేయాలనిపించడం అబ్బాయిలకంత సహజం. బేసిక్ ఇన్‌స్టింక్ట్"అన్నాడు. అతని ఆలోచనలూ, మాటలూ ఎప్పుడూ డిఫరెంట్‌గానే ఉంటాయి. అవి మాకోపట్టాన అర్థమై చావవు.

"అయితే తప్పంతా అతన్ని రెచ్చగొట్టిన ఆ అమ్మాయిదే అంటారు."

తల అడ్డంగా ఊపాడు వల్లభ్ కాదన్నట్టు.

"మరి? ఆ అమ్మాయి అలాంటి బట్టలేసుకుని గౌను పైకెగిరేలా డాన్స్ చేస్తున్నా పట్టించుకోని ఆమె తల్లిదండ్రులది" అన్నాను ఈసారి ఖచ్చితంగా అతను అవునంటాడనే నమ్మకంతో.

అయితే వల్లభ్ దానికి కూడా తల అడ్డంగా ఊపేసాడు.

"మరయితే ఈ వ్యవహారంలో కుళ్ళబొడవాల్సిందెవరినో మీరే సెలవివ్వండి" అన్నాను. అప్పటికే సహనం చచ్చింది నాకు.

"మీ సుధీర్‌గాణ్ణి. వాడే అసలు వాడు."

ఒకేసారి నలుగురు వ్యక్తులకి పొలమారడం అనేది సాధారణంగా జరగదు. ఇప్పుడు జరిగిందది. చేతుల్లోని వైన్ గ్లాసులు కింద పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం మా నలుగురికీ కలిగి ఉంటుందని ఖచ్చితంగా చెప్పగలను.

"ఏంటి మాస్టారు? మీరనేది? మధ్యలో మా సుధీర్‌గాడేం చేసాడు?" అన్నాను.

"సుధీర్ అంటే ఖచ్చితంగా మీ సుధీర్ అని కాదు నా ఉద్దేశ్యం. అలాంటి వాళ్ళు అని అర్థం."

"మాకర్థం కాలేదు" నిర్మొహమాటంగా వొప్పుకున్నాం.

"చెప్తాను. ఈరోజు మీ బిల్లు రోజూ కన్నా కాస్త ఎక్కువవుతుంది. ఫర్లేదా?" అన్నాడు. మేము ఫర్వాలేదన్నట్టు తలూపాము. అతని మాటల్లోని మర్మమేమిటో తెలుసుకోవాలన్నదే మా తాపత్రయం.


(మిగతా 27వ పేజీలో)

# ఆసాంతం..ఆనాటి ఆ జ్ఞాపకాలు

ఈమధ్య తెలంగాణా సెంటిమెంటు బలంగా ఉందన్న వాదనలు వినబడుతున్నాయి. ఒక రాజకీయ పార్టీ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు రాజీనామా చేసి ఉప ఎన్నికలు వచ్చేలా చేశారు. తెలంగాణాలో నిజాం పాలన అద్భుతమన్న ప్రచారం కూడా జరిగింది. నిజాం కాలంలో జరిగిన అరాచకాలు, ఆనాటి తెలంగాణ ప్రజలు పడ్డ కష్టాలు తెలుసుకోవాలంటే ఎం.ఎన్.రంగాచార్యులుగారు రచించిన "స్వాతంత్ర్యోద్యమ జ్ఞాపకాలు" పుస్తకం చదవాల్సిందే.

రచయిత తాతగారైన మిద్దెల నరసింహ రంగాచార్యులు జీవిత చరిత్ర చదవడం అంటే స్వతంత్ర పోరాట చరిత్రను జ్ఞాపకం చేసుకోవడమే అందునా తెలంగాణాలో నిజాం నిరంకుశ పాలన, ఇస్లాం వ్యాప్తి, ఉర్దూకో పెద్దపీట, తెలుగు అణచివేత, దొరల, దేశ్‌ముఖ్‌ల అరాచకాలు, సాయుధ పోరాటానికి దారితీసిన పరిస్థితులు ఈ పుస్తకంలో పొందుపరచబడ్డాయి. 1904లో రాజరాజనరేంద్ర ఆంధ్ర భాషా నిలయము స్థాపన వరంగల్ జిల్లాలోనే ముఖ్య ఘట్టము. 1923లో ఆంధ్ర మహాసభ, 1932లో జరిగిన కాకతీయ మహాసభలు వరంగల్ జిల్లా చరిత్రను ప్రజలకు తెలియచేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

1944లో ఆంధ్ర సారస్వత పరిషత్తుసభ వరంగల్ కోటలో జరిగినప్పుడు రజాకార్లు సభా ప్రాంగణాన్ని అగ్నికి ఆహుతి చేసినా ఆ బూడిద కుప్పలపైనే సభలు నిర్వహించి జాతీయ చైతన్యాన్ని చాటి చెప్పారు. 1946లో వరంగల్ కోటలో మొగిలయ్య హత్య జరిగిన నిజాం రాజ్యం భారతదేశంలో విలీనమవ్వాలన్న ఉద్యమానికి



ఎం.ఎన్.రంగాచార్యులు

(పరకాల)

స్వాతంత్ర్యోద్యమ జ్ఞాపకాలు

కూర్పు: రంగనాథ్ మిద్దెల

వెల: 80 రూపాయలు

ప్రతులకు: మన సంస్కృతి పబ్లికేషన్స్,

9-9-58, విశ్వకర్మ వీధి,

వరంగల్- 506 002.

దారితీసింది. తెలంగాణా స్వాతంత్ర్యోద్యమంలో పరకాల ప్రాంతం ప్రత్యేక పాత్ర పోషించింది. నిజాం వ్యతిరేక పోరాటంతో పరకాలలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 400 మంది సత్యాగ్రహులు ఉద్యమంలో భాగస్వాములయ్యారు. సాయుధ పోరాటంలో దాదాపు 100 మంది అసమాన ధైర్య సాహసాలతో నిజాంకు వ్యతిరేకంగా పోరు కొనసాగించారు. ఈ సంఘటనలకు సజీవ సాక్షి ఐన ఎం.ఎన్.రంగాచార్యుల వారి గురించి తెలుసుకోవడం, ఈ తరంవారికి ఎంతైనా ఆవశ్యం..

(బూరుగడ్డ కందాళై) మిద్దెల నరసింహ రంగాచార్యులు గారు రాఘవమ్మ, వేంకటాచార్యులు దంపతులకు జన్మించారు. విద్యాభ్యాసం పరకాల, వరంగల్, హైదరాబాదు, తెనాలిలలో జరిగింది. హిందూ ప్రచారక్ విద్య పూర్తిచేసుకున్నారు. పరకాల తాలూకా స్టేట్ కమిటీ సభ్యులుగా పనిచేసారు. గ్రంథాలయోద్యమంలో భాగంగా చెన్నకేశవ ఆంధ్ర గ్రంథాలయమును 1946లో స్థాపించి ఎనిమిది సంవత్సరాలు కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు. భారతసేవక్ సమాజ్, ఆంధ్ర సారస్వత పరిషత్, హిందీ ప్రచార సభ, సర్వోదయ సమితిలలో కూడా పలు బాధ్యతాయుతమైన పదవుల ద్వారా సేవ చేసారు. ఈ పుస్తకంలో ప్రచురించిన ఆనాటి ఫొటోలు, కరపత్రాలు, రంగాచార్యులుగారితో పరిచయమున్న పెద్దల సందేశాలు, చదివిన వారికి అలనాటి స్థితిగతులు బాగా అర్ధమవుతాయి. ఇదం నమమః (ఇది నాది కాదు) అన్న మంత్రార్ధాన్ని జీవితాదర్శంగా తీసుకుని, ఆచరించి చూపిన ధన్యజీవి ఎం.ఎన్.రంగాచార్యులుగారు. ఈ తరంలో అనేకమందికి ప్రేరణగా నిలుస్తారని ఆశిద్దాం.

**- పాలంకి సత్యనారాయణ**

---

(9 పేజీ తరువాయి)

"ఓ నెల రోజుల క్రిందట నేనో సాంస్కృతిక కార్యక్రమానికి వెళ్ళాను. సాధారణంగా అలాంటి వాటికి నేను వెళ్ళను. కానీ నా క్లోజ్ ఫ్రెండ్ ఒకడు ఆరోజు మోనో ఏక్షన్ చేస్తుంటే వెళ్ళక తప్పలేదు. ముందుగా ఒక అమ్మాయి వచ్చింది. కూచిపూడి నాట్యంలో చక్కని ఫెర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఆమె ప్రదర్శించిన హావభావాలు, నాట్య భంగిమలు చూసి మనసు ఆనంద పారవశ్యం చెందింది. అద్భుతమైన కళని ఆమె ప్రదర్శించిన తీరుకి నేను ముగ్ధుడినయ్యాను. చేతి వేళ్ళనుంచి పాదాల వరకూ ఆమె శరీరంలోని ప్రతీ అవయవాన్నీ ఎంతో నేర్పుతో లయబద్ధంగా, కళాత్మకంగా కదిలిస్తూ ఆమె నాట్యం చేస్తోంటే ఏదో చెప్పలేని అవ్యక్తానుభూతికి గురయ్యాను. లలితకళల్లో ఇంత ఆనందముందా అనిపించింది. అంత బాగుందా నాట్యం..."

అతను చెప్పేదానికీ, ఇప్పుడు కదిలిన టాపిక్‌కీ లింక్ ఎలా కలుపుతాడా అని కుతూహలంగా గమనిస్తూ వింటున్నాం.

"తర్వాత మిమిక్రీ, మేజిక్ ప్రదర్శనలు. ఆ తర్వాత మా ఫ్రెండ్ మోనో ఏక్షన్ జరిగాయి. ఇంక వచ్చిన పని పూర్తిఅయింది కాబట్టి వెళ్ళిపోదామని లేవబోతుంటే అప్పుడు వినిపించింది- మరో అమ్మాయి చేయబోయే డాన్స్ గురించిన ఎనౌన్స్‌మెంట్. కూర్చుండిపోయాను."

మేము శ్రద్ధగా వింటున్నాము. వల్లభ్ చెప్పుకుపోతున్నాడు.

"ఆ డాన్స్ చూస్తుంటే వంటిమీద తేళ్ళు, జెర్రులు పాకినట్టయింది నాకు. ఆ అమ్మాయి వయసు పట్టుమని పదహారేళ్ళుండదు. స్లీవ్‌లెస్‌లోంచి సన్నని జబ్బలు లైట్స్ వెలుగులో నిగనిగా మెరుస్తున్నాయి. పొట్టి గౌను కింద ఆమె తెల్లని బలిష్టమైన తొడలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జాకెట్‌కీ, గౌనుకీ మధ్య వంపుసొంపుల నడుము, పొట్ట దిగువున కనిపించే నాభి స్పెషల్ అట్రాక్షన్‌లా కనిపిస్తున్నాయి. నిలువెల్లా షేక్ అయిపోవడమే డాన్స్ అని ఆ అమ్మాయి భావించినట్టుగా ఉంది. కాళ్ళు వెడల్పుగా చాపి నడుము ముందుకీ వెనక్కీ ఊపడమే నృత్యం అన్నట్టుగా ఊగిపోతుంటే అంతవరకూ నిశ్శబ్దంగా చూస్తున్న కుర్రకారంతా తెగ రెచ్చిపోయారు. ఒకటే అరుపులు, పెడబొబ్బలు, ఈలలు, కేకలతో హాలంతా దద్దరిల్లిపోయింది. కుర్రకారు రెచ్చిపోతున్న కొద్దీ ఆ అమ్మాయి తన వికృత చేష్టల్ని మరింత ఎక్కువ చేస్తోంది. అలవోకగా తన గౌనుని చేతివేళ్ళతో కొద్దిగా పైకి జరిపి చూసే వాళ్ళ మతులు పోగొట్టాలని ఆరాటపడుతోంది. ఆమె దిగజారుడుతనం చూస్తుంటే నా గుండె దహించుకుపోయింది. చిత్రమేమిటంటే ఆ ప్రోగ్రాం చూస్తున్న వాళ్ళలో ఆ అమ్మాయి తల్లిదండ్రులూ ఉన్నారు."

చూచాయగా అర్థమవుతోంది అతను ఏం చెప్పబోతున్నాడో. అయినా అతను చెప్పబోయేది పూర్తిగా వినడంకోసం నిశ్శబ్దంగా ఉండిపోయాము.

"మన పూర్వీకుల పుణ్యమాని ఎంతో మహత్తరమైన నాట్య శాస్త్రాలు వారసత్వంగా మనకు సంక్రమించాయి. అదృష్టవశాత్తూ అవి అంతరించిపోకుండా ఇప్పటికీ బ్రతికే ఉన్నాయి. తమ పిల్లలకి అవి నేర్పకుండా ఈ దిక్కుమాలిన డేన్స్‌ల్ని నేర్పించే ఆ టేస్ట్‌లెస్ తల్లిదండ్రులనేమనాలి? నాకు వొళ్ళు కంపరమెత్తిందెక్కడంటే... అంతకుముందు ఓ అమ్మాయి నిండైన దుస్తులతో అద్భుతంగా కూచిపూడి నాట్యం చేస్తున్నంతసేపూ ఈ కుర్రకారులో ఎలాంటి స్పందనా లేకపోయింది. నిజం చెప్పాలంటే వొళ్ళు కనబడేలా డ్రెస్ చేసుకోడానికి పెద్దగా కళ అవసరంలేదు. కాళ్ళు వెడల్పుగా చాపి అసభ్యకరమైన భంగిమలు ఇవ్వడానికి సంవత్సరాల తరబడి అంకిత భావంతో కృషి చేయవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. అయినా దానికే ఎక్కువ గుర్తింపు రావడం ఆశ్చర్యంగా లేదూ? అది చూసేవాళ్ళ చీప్ టేస్ట్‌ని తెలియజేయడం లేదు?

ఇందులో నేను అసభ్యంగా డాన్స్ చేసిన అమ్మాయిని తప్పు పట్టడంలేదు. ప్రతీ మనిషి గుర్తింపుకోసం ఆరాట పడతాడు. అందుకోసం కొంతమంది కళలని ఆశ్రయిస్తారు. ఆ కళ వెర్రితలలు వేయడానికి కారణం? దానికి చప్పట్లు కొట్టే మనంకాదా? మెచ్చుకుంటూ విజిల్స్ వేసే మనం కాదా?

మనం దేన్ని మెచ్చుకుంటున్నామనే దాన్నిబట్టే మన టేస్ట్ ఉంటుంది. మన టేస్ట్‌బట్టే సమాజం నడక ఆధారపడి ఉంటుంది. అంతా మనలోనే ఉంది.

అందుకే ఇందాక మీరు రోడ్డుబయట చూసిన సంఘటనలో అమ్మాయిని ఏడిపించిన అబ్బాయిని నేను తప్పుపట్టడంలేదు. అలాగని ఆ అమ్మాయినీ తప్పుపట్టడం లేదు. తాను ఎలా ఉంటే అందరూ ఉర్రూతలూగుతారో అలాగే ఉండాలని ఆ అమ్మాయి ప్రయత్నిస్తోంది.

తప్పల్లా ఆ అమ్మాయి అలా ఉన్నందుకు అసహ్యించుకోకపోగా చొంగలు కార్చుకుంటూ చూస్తున్న వాళ్ళందరిదీను. అమ్మాయి వేషధారణ గురించి కొంచెమైనా స్పృహలేకుండా అలా కనిపించడంలో తప్పులేదనిపించేలా టీవీల్లో సైతం డాన్స్ చేయనిస్తున్న తల్లిదండ్రులందరిదీను. ఎంత అసభ్యంగా భంగిమలిస్తే అన్ని ఎక్కువ మార్కులేసి అభినందిస్తున్న టీవీ ప్రోగ్రాం జడ్జిలందరిదీను. డాన్స్ ఎంత ఛండాలంగా ఉంటే అంత గట్టిగా విజిల్ వేసి ఎంకరేజ్ చేస్తున్న మీ సుధీర్‌లాంటి వాళ్ళందరిదీను" ఆవేశంగా చెప్పాడు వల్లభ్.

అప్పటికి కానీ అర్ధంకాలేదు మాకు అతను మా సుధీర్‌గాణ్ణి సమాజాన్ని మార్చగలిగే యుగకర్త అని ఎందుకన్నాడో, మార్చగలిగే యుగకర్త అన్నాడే కానీ, బాగుచేసే యుగకర్త అనలేదన్న సంగతి మొదట్లో మేము గ్రహించలేకపోయాము. ముందే చెప్పానుగా, అతని మాటలు మొదట్లో తప్పుగా అనిపించినా తర్వాత్తర్వాత నిజమనిపిస్తూ ఉంటాయని!

"నిజమే గురువుగారూ. సమాజాన్ని మలుపు తిప్పగలిగే శక్తి ధైర్యంగా విజిల్ వేసి తమ ప్రోత్సాహాన్ని తెలియజేసే వాళ్ళల్లోనే ఉంటుంది. అయితే ఆ విజిల్ వేసే వాడి టేస్ట్‌నిబట్టే సమాజం తిరిగే మలుపు ఎటువైపన్నది ఆధారపడి ఉంటుంది. ఎప్పటిలాగే మీ మాటలతో మేము మళ్ళీ ఏకీభవిస్తున్నాము" అన్నాను.

ఆ మేధావి సొట్టబుగ్గలు మళ్ళీ దర్శనమిచ్చాయి. ★